# మనం విశాఖపట్నం



అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

ఆదివారం | 19 | జనవరి | 2025 పేజీలు: 5

## కలెక్టరు కార్యాలయంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్"

అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



2

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సాధనే ప్రభుత్వ లక్ష్యం

నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి





విశాఖపట్నం, జనవరి 18 మనం న్యూస్: స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర సాధనే ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, కార్పొరేటర్లు లావణ్య, లక్ష్మి లతో కలిసి జీవీఎంసీ 3వ జోన్ పరిధిలోని శివాజీ పార్కులో మొక్కలను నాటి ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం యొక్క ప్రతిజ్ఞ చేసిన అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతి నెల 3వ శనివారం విశాఖ నగరం లో అన్ని వార్డులలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీవీఎంసీ పరిధిలో అన్ని పార్కులలో జనవరి 3వ శనివారం నాడు ఈ కార్యక్రమం నిర్వహించడంతోపాటు, పార్కులను శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్న నాడు మనిషి ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ముఖ్యంగా వ్యర్థాలు సేకరణ, కాలుష్య నియంత్రణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకం, నీరు ఆదా, కాలువలు , గెడ్డలు శుభ్రత మొదలైనవి ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన నాడు స్వర్ణాంధ్ర సాధన తోపాటు స్వచ్ఛ విశాఖ సాధించగలమని

..మిగతా 2లో



## సంక్షేమ సంస్కర్త ఎన్టీఆర్

### ఘనంగా నివాళులర్పించిన భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం జనవరి 18 మనం న్యూస్ : పేదలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన సంస్కర్త అన్న ఎన్టీఆర్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం రామకృష్ణ బీచ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే 100 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో సహా పెకిలించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని చెప్పారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలకు ప్రసరింపజేసిన ఎన్టీఆర్ కారణజన్ముడని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు కోటి పార్టీ సభ్యత్వాలతో ప్రభంజనం సృష్టించారని చెప్పారు. పార్టీకి వెన్నెముకగా నిలిచిన కార్యకర్తల కోసం ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు. తెలుగువారి ఆరాధ్య దైవంగా, ఆపదలో ఆదుకున్న అన్నలా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల పునరుజ్జీవ ప్యాకేజీకి చంద్రబాబు కృషే ప్రధాన కారణమన్నారు. ఎంపీ ఎం.శ్రీభరత్, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం. ప్రణవ గోపాల్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సకాలంలో న్యాయ సేవలు అందించడమే మా ప్రథమ కర్తవ్యం!

### ఏపీ చీఫ్ జస్టిస్ ఠాకూర్



విశాఖపట్నం, జనవరి 18 మనం న్యూస్ న్యాయం కోసం తమ వద్దకు వచ్చే ప్రజలకు సకాలంలో న్యాయం అందించడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమని ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. శనివారం నుంచి రెండు రోజుల పాటు బీచ్ రోడ్డు ఏయూ కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న సౌత్ జోన్ -2 రీజనల్ జ్యుడీషియల్ కాన్ఫరెన్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేసారు. ఆయన మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షి దారులకు సకాలంలో న్యాయం అందించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అయితే పలు కారణాల వల్ల వారు కొన్ని సార్లు న్యాయం కోసం సంవత్సరాల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో న్యాయం అందించి కక్షిదారులకు ఆనందం కలిగించడంలో తాము అనునిత్యం పలు సవాళ్లను ఎదుర్కొంటున్నా మన్నారు. వాటిని అధిగమించడానికి తాము నిత్యం ప్రయత్నిస్తూనే ఉంటామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఆధారిత సేవలతో తమ సామర్థ్యం కొంత మేర మెరుగు పడుతోందన్నారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్

..మిగతా 2లో



## కలెక్టరు కార్యాలయంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్"

**అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, జనవరి 18 మనం న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యాక్రమం జిల్లాలో నిర్వహించడం ద్వారా స్వచ్ఛ విశాఖగా తీర్చిదిద్దాలనే జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని శనివారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కార్యాలయ సిబ్బంది కార్యాలయ పరిసారాలను శుభ్రం చేసి నిర్వహించారు. ఈ సంధర్భముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అంకితం కావాలని సూచించారు. ఈ సంధర్భముగా జిల్లా కలెక్టరు కార్యాలయంలో పలు సెక్షన్ లను కలియ తిరుగుతూ పరిశుభ్రత పట్ల ఉద్యోగులకు అవగాహన కలిగించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు

## ప్రజలకు సకాలంలో న్యాయ సేవలు అందించడమే మా ప్రథమ కర్తవ్యం!




మొదటి పేజీ తరువాయి...

అనిరుధ్ బోస్ మాట్లాడుతూ దేశంలో ఉన్న వివిధ న్యాయస్థానాల్లో లెక్కకు మిక్కిలిగా వ్యాజ్యాలు నమోదవుతున్నా యన్నారు. ఇంత వరకు దేశ వ్యాప్తంగా 4.5 కోట్ల వ్యాజ్యాలు పెండింగ్లో ఉన్నా యన్నారు. గత సంవత్సరం దేశ వ్యాప్తంగా 37 లక్షల వ్యాజ్యాలు నమోదవ్వగా, 38 లక్షల వ్యాజ్యాల తీర్పులు వెలువడ్డా యన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో న్యాయ సేవలను సమర్థంగా అందించడానికి ప్రయత్నించా లన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ మాట్లాడుతూ త్యాగరాజ ఆరాధనోత్సవాలు జరుగుతున్న వేళ ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని పేర్కొన్నారు. గతంలో నియమించిన లా కమిషన్ చట్టబద్ధంగా పనిచేయలేక పోవడంతో జ్యుడీషియల్ అకాడమీని నియమించా రన్నారు. ఈ జ్యుడీషియల్ అకాడమీ జడ్జీలు, అకడమిక్ లా పర్సన్స్, లాయర్స్ నియామకంలో సమర్ధ వంతంగా పని చేస్తోందన్నారు. 2011వ సంవత్సరంలో ఒక అడ్వర్ టైజింగ్ సంస్థకు సంబంధించిన కేసు కోర్టుకు వస్తే దాని తీర్పు 2024లో వచ్చిందన్నారు. అదే విధంగా కోర్టుకు వచ్చిన అన్న దమ్ముల ఆస్తి తగాదాల తీర్పులు 25 సంవత్సరాల తరువాత వస్తున్నా యన్నారు. ఈ విధానం మరాలన్నారు. ఈ కార్యక్రమంలో జార్ఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్. రామచంద్ర రావు, ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ జి.నరేంద్ర, పలువురు జిల్లా న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సాధనే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఢిల్లీ లాంటి నగరాలు కాలుష్యం వలన అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు మనకి తెలుసని, కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ ఇప్పటికే వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తుందని తెలిపారు. దీనిని అన్ని కార్యాలయాలు, సంస్థలు పాటించాలని సూచించారు. స్వచ్ఛతలో 4వ ర్యాంకు ఉన్న విశాఖను మొదటి ర్యాంకు సాధించేందుకు జీవీఎంసీ తోపాటు ప్రజలు, పలు సంస్థలు కృషి చేయాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనతో స్వచ్ఛమైన ఆంధ్ర సాధనకు కృషి చేస్తున్నారని, 2047 సంవత్సరం నాటికి రాష్ట్ర అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చూడాలనే తపనతో పని చేస్తున్నారని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వంతో కలిసి ప్రజలు, ప్రజాప్రతినిధులు, పలు సంస్థలు పనిచేయాలని సూచించారు. నగరానికి పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా నగర పరిస్థితులు అనుకూలంగా ఉండాలని, గాలి, నీరు, వాతావరణం, పరిసరాల పరిశుభ్రత, నివాసయోగ్యత మొదలైనవి కలిగిఉండాలని తెలిపారు. దేశం లో స్వచ్ఛతలో 4వ ర్యాంకులో ఉన్న విశాఖ నగరం ప్రజల సహకారంతో మొదటి ర్యాంకు సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతీ నెలలో 3వ శనివారం నాడు స్వచ్ఛత కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. జీవీఎంసీ కమిషనర్ ఆలోచన మేరకు నగర పరిధిలో ప్రతీ నెల పరిశుభ్రమైన వార్డును ఎంపిక చేసి ఆ వార్డు అభివృద్ధి పనుల కొరకు ఐదు లక్షలు మంజూరు



చేస్తారని, అలాగే అదే వార్డులో నిబద్ధతతో పనిచేసిన నలుగురు శానిటరీ కార్యదర్శులకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున నగదు బహుమతులను జివిఎంసి అందిస్తుందని తెలిపారు. ఈ రకమైన పోటీ తత్వం ఉంటే నగరం పరిశుభ్రతతో అభివృద్ధి చెందుతుందని, తద్వారా నగరానికి పెట్టుబడులు, పరిశ్రమలు, విదేశీ పర్యాటకులు వస్తారని అలాగే మన విశాఖ నగరం ప్రపంచ స్థాయి గుర్తింపును పొందుతుందని తెలిపారు.

తదుపరి జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న నాయకులని గతంలో జన్మభూమి, శ్రమదానం లాంటి కార్యక్రమాలు చేపట్టి నగరాలను, గ్రామాలను పరిశుభ్రపరచిన విధానం మనకు తెలుసని తెలిపారు. అదే విధంగా ఈ ఏడాది జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతి 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించారన్నారు. ప్రజల సహకారం లేనిదే ఏది సాధించలేమని అందుకు ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్, ఆర్పీలు, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు సహకారంతోనే సాధ్యమని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు, కాలువలు శుభ్రం చేయగలరని, మీ ఇంటిని శుభ్రం చేయలేరని అందుకు ప్రజలు తమ ఇండ్లను శుభ్ర పరిచినట్లే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇండోర్ లాంటి నగరాలు మొదటి ర్యాంకు సాధిస్తున్నాయంటే అక్కడ ప్రజల్లో పరిశుభ్రతపై మంచి అవగాహన ఉందని అక్కడ టీ అమ్మే వాడి దగ్గర నుండి ఆటో డ్రైవర్ వరకు వారి చెంత చెత్తబుట్ట పక్కనే ఉంటుందని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రత కొరకు మహిళా సంఘ సభ్యులు, ఆర్పీలు, శానిటరీ కార్యదర్శిలు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలో జివిఎంసి జనవరి 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను మాత్రమే నిషేధించిందని పూర్తిగా ప్లాస్టిక్ వస్తువులను నిషేధించలేదని ప్రజలు గమనించాలన్నారు. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించామని అందుకు వినియోగానికి తగిన విధంగా ప్రత్యామ్నాయమైన వస్తువులు నగరం లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ప్రజల అవగాహన కొరకు ప్లాస్టిక్ పొరవున్నపేపర్ కప్ లలో తేనీయాలకు బదులుగా రాగి పిండితో తయారుచేసిన క్రంచి బిస్కెట్ కప్పులో "కాఫీ" "టి" లను ఈ కార్యక్రమానికి హాజరైన వారికి అందించడం జరిగిందని అదనపు కమీషనరు ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు, డి.డి.హెచ్ ఎమ్.దామోదర రావు, పిడి – యుసిడి పి.ఎమ్.సత్యవేణి, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, ఇతర జీవీఎంసీ అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, తిరుమల నగర్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జెడీ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర నగర్ ప్రధాన గెడ్డకు మెస్ ఏర్పాటు చేయండి

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**

విశాఖపట్నం జనవరి 18 మనం న్యూస్: నరేంద్ర నగర్ ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్థాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 43వ వార్డు పరిధిలోని నరేంద్రనగర్, ఎంఎస్ఎఫ్–5, తాటి చెట్ల పాలెం హైవే వద్ద ఉన్న అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తో కలిసి పర్యటించారు. వార్డు కార్పొరేటర్ వార్డులోని పలు సమస్యలైనా నరేంద్ర నగర్ గెడ్డకు మెస్ ఏర్పాటు, వీధిలో ఉన్న ఐరన్ బ్రిడ్జి తొలగించి ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణం, పలు వీధులలో విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు సూచించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నరేంద్ర నగర్ లోని ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్థాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని వీధుల్లో ఉన్న ఇనుప బ్రిడ్జి స్థానం లో మంజూరైన ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించి ప్రారంభించాలని పర్యవేక్షక ఇంజనీరు



సంపత్ కుమార్ ను ఆదేశించారు. కాలనీలోని పలు చోట్ల విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ లేనందున ఇంతవరకు ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఎందుకు చేయలేదని ఎమినిటీస్ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ పోల్స్, వీధిలైట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులో కేబుల్ మరియు విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా వున్న వాటిని గమనించి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కేబుల్ ఆపరేటర్ల యాజమాన్యంతో మాట్లాడి వాటిని క్రమబద్ధీకరించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, గెడ్డలు, కాలవలలో వ్యర్థాలు తొలగింపు మొదలైన చర్యలు చేపట్టడం తో పాటు నిత్యం పర్యవేక్షించాలని ఎ.ఎమ్.ఒ.హెచ్ డా.సునీల్ కుమార్‌ను కమీషనరు ఆదేశించారు. అనంతరం తాటిచెట్లపాలెం వద్ద ఉన్న ఎం ఎస్ ఎఫ్ –5 ను పరిశీలించి ఏ రోజు వ్యర్థాలు ఆ రోజు నిలవలేకుండా డంపింగ్ యార్డ్ కు తరలించాలని జోనల్ కమిషనర్ బి. రామును ఆదేశించారు. అలాగే సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్ వినియోగించుకుంటున్నారని ఆరా తీశారు. నిత్యం పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. జోన్ పరిధిలోని ఉన్న అన్ని అన్న క్యాంటీన్లను నిత్యం పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వహక ఇంజనీర్లు మురళీకృష్ణ, తారా ప్రసన్న, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**జీవీఎంసీ 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత**

**29వ వర్ధంతి సందర్భంగా మధురవాడ పరదేశిపాలెం లో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి ఘన నివాళులు**

**పేదలకు పండ్లు,దుప్పట్లు పంపిణీ**



మధురవాడ జనవరి 18 మనం న్యూస్ : పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి గా సంక్షేమ పాలన అందించి తెలుగు వారి కీర్తి పతాక నందమూరి తారక రామారావు అని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు.మధురవాడ పరదేశిపాలెం కూడలిలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి గజమాలతో ఘన నివాళులు అర్పించారు.పేదలకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ నిర్వహించారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ప్రదాత టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలోనే అమలు చేసి పేదలకు కూడు,గూడు, గుడ్డ ఉండాలని సంకల్పించిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత మహిళలకు సైతం సమున్నత గౌరవం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఆయన బౌతికంగా మనమధ్య లేకపోయినప్పట్టికీ ఆయన ఆశయాలు స్ఫూర్తిగా ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు,కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో జనరంజకమైన పాలన సాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, బోయి వెంకటరమణ, టిడిపి భీమిలి బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, బోయి రమాదేవి, ఈగల రవికుమార్, యువత అధ్యక్షులు కొండపు రాజు, వియ్యపు నాయుడు, బోర సూరిబాబు రెడ్డి, ఎర్రయ్య రెడ్డి, ముచ్చి రామనాయుడు, సూర్యచంద్ర, వెంకటరెడ్డి, అప్పల రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బొడ్డేపల్లి రంగారావు, కర్మోజి గోవిందరావు, వైకుంఠరావు, దుర్గారావు, యోగేష్, కొత్తల శ్రీనివాసరావు, జోగేశ్వరరావు పాత్రో, ఓలేటి శ్రావణ్, ఐ టి డి పి విజయ్, వంక నూకరాజు, మోహన్, మదీనా, నారాయణశెట్టి చక్రపాణి, నాగేశ్వరరావు, రామనాయుడు, రాంబాబు, ఈగల అప్పలనాయుడు, బోని రాజు, మహిళా నాయకులు సరస్వతి, సునీత, వనిత, రమణమ్మ, లక్ష్మి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కారం బాపన్న దొర కుమారుడు డాక్టర్ అంత్యక్రియలు

గంగవరం, జనవరి 18 మనంన్యూస్: రంపచోడవరం ఏజెన్సీ గంగవరం మండలం జగ్గంపాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కారం బాపన్న దొర కుమారుడు డాక్టర్ అంత్యక్రియలకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై డాక్టర్ కి ఇటువంటి సంఘటన జరగడం వారి కుటుంబానికి చాలా బాధాకరమని కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి.ఎస్.పి మాడే రాములు , రంపచోడవరం టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు ,అసోసియేషన్ ఉమ్మడి రాష్ట్ర నాయకులు, పూనం అనిల్ , కిన్నరి శ్రీను , కోసం అనిల్ , మల్లేశ్వరరావు, కుటుంబ సభ్యులు



# విమ్స్‌లో స్వచ్ఛ ఆంధ్ర దివస్

విశాఖపట్నం జనవరి 18 మనం న్యూస్ : హనుమంతువాక సమీపంలో ఉన్న విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం పరిసరాలను వైద్యులు, సిబ్బంది శుభ్రత చేశారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర దివస్ ను విమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు.విమ్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను సిబ్బందితో కలిసి శుభ్రత చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ఆస్పత్రి మొత్తం పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే వైద్యులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా. పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ స్వచ్ఛ ఆంధ్ర దివస్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





# గంగవరంలో యన్‌టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

గంగవరం, జనవరి ,18 మనంన్యూస్ : మండల అధ్యక్షులు పాము అర్జున్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ కీ. శే నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి గంగవరం మండల నెల్లిపూడి గ్రామం నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద పూలదండ అలంకరణ,పూల అభిషేకం జరుపబడినది.ఈ కార్యక్రమంలో గంగవరం మండల ప్రధాన కార్యదర్శి దుమ్ముల భాను ప్రకాష్ అము దాలబండ ఎంపీటీసీ పండా ఆదినారాయణ,నియోజకవర్గం నాయకులు బండి వెంకటరమణ,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి పామర్తి వీరబాబు,యువత అధ్యక్షులు బొట్టా కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సింహాద్రి రాంబాబు,నియోజకవర్గం సోషల్ మీడియా పులాగే రాజు,నెల్లిపూడి గ్రామ నాయకులు పిసా అధ్యక్షులు అన్నిక నాగేశ్వరావు,తుపాటి నాగేశ్వరావు, కొంజర్ల సత్యనారాయణ,దుమ్ముల రాంబాబు,మాడిమి వందనం,గొల్లపల్లి స్వర్ణ,గంగరాజు, ఆచార్య,జట్ల కొండ,మొల్లేరు నాయకులు గుత్త శ్రీరాములు,కమ్మరి రాంబాబు మండల జనసేన నాయకులు జగ్గు గోపాల్ కృష్ణ ,చింత పల్లి రాంబాబు గంగవరం తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోటపల్లి, తారకరామ తీర్థ ప్రాజెక్ట్ ఎస్.ఇ. గా స్వర్ణ కుమార్



విజయనగరం జిల్లా, జనవరి 18 మనం న్యూస్: సర్దార్ గౌతులచ్చన్న తోటపల్లి ప్రాజెక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ గా కె వి ఎన్ స్వర్ణ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. తారక రామ తీర్థసాగరం ప్రాజెక్టు కు కూడా ఆయన ఎస్.ఇ.గా వ్యవహరిస్తారు. ఇప్పటి వరకు ఆయన శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఎస్ ఇ గా చేశారు. ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. బొబ్బిలి సర్కిల్ జల వనరుల శాఖ ఎస్ ఇ గా ఆర్. అప్పారావు నియమితులయ్యారు.



# గంగవరంలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

గంగవరం, జనవరి18 మనంన్యూస్ మనంన్యూస్: గంగవరం లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా గంగవరం సచివాలయం వద్ద ఎంపీడీవో పీజీ రామకృష్ణ సర్పంచ్ కలుముల అక్కమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ మానవహారం నిర్వహించారు ఉద్యోగులు ప్రజాప్రతినిధులు అంగన్వాడీ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. మాజీ ఎంపీటీసీ బులియమ్మ కోఆప్షన్ సభ్యులు చెన్నారావు సూపర్వైజర్లు ఐసిడిఎస్ సత్యవతి, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి రామలత, వీఆర్వో వెంకన్న దొర అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎంలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు సినీ ధృవతార ఎన్టిఆర్ చిరస్మరణీయుడు

### చంద్రంపాలెం బాపూజీ కళమందిరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన చంద్రంపాలెం తెలుగు తమ్ముళ్లు



మధురవాడ జనవరి 18 మనం న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు , తెలుగు సినిమా ధ్రువతార నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు చిర స్మరనీయుడని జీవీఎంసీ ఏడో వార్డు తెలుగు తమ్ముళ్ళు పేర్కొన్నారు. శనివారం జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ ఆరో వార్డు పరిధి చంద్రంపాలెం బాపూజీ కళమందిరంలో ఉన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు, తెలుగు సినిమాకు స్వర్గీయ ఎన్టిఆర్ చేసిన సేవలను కొనియాడారు. అతను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న బిరుదుకు పూర్తిగా అర్హుడన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏడో వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ,టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకట రావు, ఏడో వార్డు టిడిపి అధ్యక్షుడు పిళ్ళా నర్సింగ రావు, ఏడో వార్డు టిడిపి సీనియర్ నాయకులు పిళ్ళా రాము,పిళ్ళా కృష్ణ, ఎన్ నరసినాయుడు, జాగుపల్లి సూరాజు,పోతిన వాసు,పిళ్ళా రామణ, పిళ్ళా కనకారావు,పిళ్ళా వెంకట రమణ పిళ్ళా పోతన్న తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.



# తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్

### 7 వార్డులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు...


### ముఖ్య అతిథిగా పాల్గొన్న 7వ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ

మధురవాడ జనవరి 18 మనం న్యూస్: ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా 7 వ వార్డ్ మధురవాడ ప్రభుత్వ హాస్పిటల్ సమీపంలో నాగోతి సూర్య ప్రకాష్ ఆద్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించి వృద్ధులకు,వికలాంగులకు హాస్పిటల్ లో బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 7 వ వార్డ్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబర్ పిళ్ళా మంగమ్మ, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు 7వ వార్డు ప్రెసిడెంట్ పిళ్ళా నర్సింగరావు, 7వ వార్డు సెక్రటరీ కానూరి అచ్యుత్ రావు,నాగోతి సూర్య ప్రకాష్ పిళ్ళా రాము పిళ్ళా కృష్ణ మోహన్ నాగోతి శివాజీ పోతిన నాయుడు పి వి ఎస్ ఎన్ బాలాజీ మణిగం కుమార్ బుజ్జి గణపతి బండయ్యా సింహాచలం టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# మహా కుంభ మేళా లో అలరించిన ఉష శ్రీ భరతనాట్య ప్రదర్శన

విశాఖపట్నం జనవరి 18 మనం న్యూస్ : ప్రయాగరాజ్ లో జరుగుతున్నటువంటి మహా కుంభ మేళా లో తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన శ్రీవారి నమూనా ఆలయం లో స్వామివారి ఊంజల్ సేవ కార్యక్రమం తరువాత హిందు ధర్మ ప్రచార పరిషత్ మరియు శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల డా ఎం ఉమా మదు బాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్యం కార్యక్రమం లో గురు డా పరంకుశం శరత్ చంద్ర బృందం భరతనాట్యం కార్యక్రమం ఆధ్యంతం భక్తులను ఆకట్టుకుంది ఉషా శ్రీ తన హవా భావాలతో భరతనాట్య ప్రదర్శన అందరిలో భక్తి భావాన్ని పెంపొందించింది. 144 సంవత్సరాల కు వచ్చే మహా కుంభ మేళా లో భరతనాట్యం ప్రదర్శనలు చేయడం తమ పూర్వ జన్మ సుకృతం గా శరత్ చంద్ర బృందం తెలిపారు.




# స్వచ్ఛ దివస్‌తో దేశంలో అత్యంత పరిశుభ్రత

### రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ర్యాలీ



పెదబయలు జనవరి 18మనం న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలకొక కమిటీగా ఏర్పడి 12 మాసాలకు 12 లతో కార్యక్రమా నిర్వహణకు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్ పూర్ణయ్య తెలిపారు ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రతిజ్ఞతో ప్రారంభించారు.

పర్యావరణ పరిరక్షణ అంశంలో కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ను ప్రోత్సహించడం పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజా ఆరోగ్య పరిరక్షణ పర్యావరణం పై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం పర్యాటకులు యాత్రికులు పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణమును కల్పించడం ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం మరియు పిల్లలు భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రత పై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతు ఉంది మార్గదర్శకాలు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామి చేయాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నందున స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రజలను భాగస్వామ్యం చేయడం జరిగినది ఆయన తెలిపారు

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మండల పరిషత్ కార్యాలయం పెదబయలు నందు జాతిపిత మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పిమ్మట పెదబయలు మండల స్థాయి అధికారులు అందరూ కలిసి మండల పరిషత్ కార్యాలయం మండల రెవెన్యూ కార్యాలయం

ఆవరణలను పరిశుభ్ర పరచడమైనది, అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం నుండి పెదబయలు మూడు రోజుల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించి పరిశుభ్ర రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు గాను స్వచ్ఛత కోసం అంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపు ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కు సంబంధించిన ప్రతిజ్ఞను కూడా చేయించడం జరిగినది. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఈరోజు పెదబయలు మండలంలో ఉన్నటువంటి 23 గ్రామపంచాయతీలలో పరిధిలో కూడా పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మరియు గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్నటువంటి అన్ని శాఖల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహించి ఉన్నారు. పెదబయలు మండలం పరిధిలో మొత్తం 12 వ్యక్తిగత ఇంకుడు గుంతలు పనులను కూడా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గండేరు.రంగారావు , వైస్ ఎంపీపీ శ్రీ కొర్రా.రాజబాబు , ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , నరసింహారావు , అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు గారు, ఏపీఎం దేవా మంగగారు, వెటర్నరీ డాక్టర్ , అన్ని మండల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధన

**జేసి డా. అభిషేక్**



అల్లూరి జిల్లా పాడేరు, జనవరి 18 మనం న్యూస్: ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధన సాధ్యమని సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను శనివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబంది తో ఏర్పాటు చేసిన స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జేసి మాట్లాడుతూ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఘన వ్యర్ధ పదార్ధాల నిర్వహణ, సంపద సృష్టి, పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నేలా మూడవ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి, ఇప్పటికే సేకరించిన ప్లాస్టిక్ ను రి సైక్లింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాలు అధికంగా ఉన్నందున పర్యాటకులు చేత్తను ఇష్టానుసారం విడిచి వెళ్ళకుండా నిర్ణీత స్థలం కేటాయించడం, ప్లాస్టిక్ నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతకు అందరం భాద్యత తీసుకోవాలన్నారు. ఇళ్ళ నుండి తడి, పొడి చెత్తలను సేకరించి వర్మి కంపోస్ట్ కు వినియోగించాలన్నారు. గ్రామాలలోని ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేట్ చేయాలన్నారు. మతపరమైన ప్రదేశాలను, పరిశరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బహిరంగ మల విసర్జన లేకుండా ప్రతి కుటుంభం టాయిలెట్లను వినియోగించాలని సూచించారు. సందర్భంగా స్థానిక రైతు బజారులో నిల్వ ఉన్న చెత్తను తొలగించడంతో పాటు, అక్కడ దుర్గంధ భరితంగా ఉన్న కాలువలను పూడిక తీసి పరిశుభ్రం చేయించారు. ముందుగా అంబేద్కర్ కూడలి వద్ద హాజరైన వారందరూ మానవ హారంగా ఏర్పడి ప్రముఖుల ప్రసంగాలను విని అవగాహన పొందారు. హాజరైన వారందరిచే స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. జిసిసి చైర్మన్ కె. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రజల జీవనంలో భాగం కావాలని, పరిశుభ్రత ప్రజల ఆలోచనలో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తన ఇంటితో పాటు తన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, పరిశుభ్రత భాద్యత పారిశుద్ధ్య కార్మికులది మాత్రమె కాదని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఎవరి పరిసరాలను వారే శుభ్రం చేసుకోవాలని కోరారు. చెత్త రహిత సమాజం అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలిగినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వి. కాంతమ్మ, మాజీ మంత్రి పత్తి మణికుమారి, మాజీ ఎంపిపి బి. విజయ రాణి, జిసిసి డైరెక్టర్ బి. నాగ రాజు, స్థానిక సర్పంచ్ కె. ఉషారాణి, సర్పంచులు పాండురంగ స్వామి, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

**ఆనందంగా పాల్గొన్న అన్ని శాఖల అధికారులు**
**ప్రతి మూడవ శనివారం తప్పక ఆచరించండి**
**ఆరోగ్యాన్ని భద్రపరచుకోండి**
**-ఐటిడిఏ పిఓ**



చింతూరు, మనం న్యూస్ జనవరి 18: చింతూరులో సబ్ డివిజన్ పరిధిలోని చింతూరు ఎర్రంపేట రహదారిపై శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ హాజరయ్యారు.

కార్యక్రమం చింతూరు ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహణతో ప్రారంభమైంది. తర్వాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముగిసిన అనంతరం బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు, గడ్డి, పిచ్చి మొక్కలు వంటి అనేక హానికరమైన వస్తువుల వ్యర్థాలు ,చెత్తను తొలగించారు. బస్టాండ్ చుట్టూ ఉన్న ప్రాంతం పూర్తిగా ఈ కార్యక్రమంలో భాగంగా శుభ్రంగా మారింది. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి మన ప్రాంతం, మన గ్రామంలో జరగాలని నిర్ణయంతో ఐటీడీఏ పీవో అపూర్వ భారత్‌తో పాటు ఎంపీడీవో చైతన్య, ఉప వైద్యాధికారి డా. పుల్లయ్య, పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వారిని పీవో అపూర్వ భారత్ బహుమతులతో సత్కరించారు.



స్వచ్ఛ చింతూరు సబ్ డివిజన్ గా మారుస్తా : ఐటీడీఏ పీవో అపూర్వ భారత్ ఈ సందర్భంగా అపూర్వ భారత్ మాట్లాడుతూ, గ్రామాలు శుభ్రంగా ఉంటే ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థికంగా బలపడతారని గ్రామాలు పురోగతి సాధించాలి అంటే శుభ్రంగా గ్రామాలను ఉంచుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి గ్రామ గ్రామాన ఆచరించాలని "ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్‌ను క్రమంగా పాటించి, ప్రతి గ్రామం శుభ్రంగా ఉండేలా చూడాలి" అని ప్రజలకు, అధికారులకు పిలుపునిచ్చి, బస్టాండ్ పరిసరాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అపూర్వ భారత్ ఎంపీడీవో చైతన్యకు ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా చింతూరులో స్వచ్ఛతపై అవగాహన పెంపొందడమే కాకుండా, స్వచ్ఛ ఆంధ్రకు అందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.



# చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతుల ఆర్థిక సహాయం



రాజవొమ్మంగి, జనవరి18 మనం న్యూస్: రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలోని చిన్నయ్యపాలెం గ్రామ శివారులో నివాసం ఉంటున్న నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన గెమ్మెల మౌనిక 6 డెంగ్యూ వ్యాధి గురై కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకొని బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం సహృదయంతో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, విజయభాస్కర్ దంపతులు శనివారం రూ 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. డెంగ్యూ వ్యాధి గురైన బాలిక మౌనిక గత నాలుగు రోజుల నుండి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. బాలిక ఆరోగ్య పరిస్థితిని మౌనిక తల్లిదండ్రులు గెమ్మెల పెంటయ్య,రాధ లను రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ అడిగి తెలుసుకున్నారు.అదర్య పడవొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆర్థికంగా ఆదుకున్నందుకు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ దంపతులకు మౌనిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మధురవాడలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

**స్వతంత్రనగర్ పార్కులో పాల్గొన్న 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.**

మధురవాడ జనవరి 18 మనం న్యూస్ : జీవీఎంసీ 5వ వార్డు పరిధి స్వతంత్రనగర్ పబ్లిక్ పార్క్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలత పాల్గొని స్థానిక మహిళలు యువత పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేసి పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపుమేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివాస్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్, సానిటరీ సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

